తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
11 మే 2026
పేజీలు : 8
Follow :



**జనంసాక్షి ప్రత్యేక కథనం**

# వైర్లు తీస్తే పాపం పోతుందా?

**○అక్రమార్కుడిని కాపాడుతున్న కరెంట్ అధికారులు ○ఇందుగులలో నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకున్న విద్యుత్ శాఖ ○ఆధారాలతో వార్తలు వచ్చినా కాంట్రాక్టర్‌పై చర్యలు శూన్యం ○మామూళ్ల మత్తులో చట్టాన్ని అమ్ముకుంటున్నారా?**



**మాడుగులపల్లి, మే 10 (జనంసాక్షి):** అక్రమాలను ఎండగడితే చర్యలు తీసుకోవాలి కానీ మాడుగులపల్లి మండలం ఇందుగులలో మాత్రం అధికారులు కళ్ళు మూసు కొని నటన చేస్తున్నారు గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ కు డైరెక్ట్ కన్నం వేసి, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ దొంగతనం చేస్తున్న కాంట్రాక్టర్ బరి తెగింపుపై జనంసాక్షి వరుస కథనాలతో అధి కారు లను ఉలిక్కిపడేలా చేసింది అయితే, పత్రికా కథనాలకు స్పందించి అక్రమ కనెక్షన్లను తొలగించామని చెబుతున్న అధికారులు, అసలు నిందితుడైన కాంట్రాక్టర్‌ను మాత్రం తాకడానికి భయపడుతున్నారు కేవలం వైర్లు తీసేస్తే చేసిన పాపం పోతుందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

**అధికారుల చిత్తశుద్ధి ఇంతేనా?**

సాధారణ పౌరుడు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వేల రూపాయల జరిమానాలు విధించే అధికారులు, ఇంత బహిరంగంగా దొంగతనానికి పాల్పడిన కాంట్రాక్టర్‌పై ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదు? అక్రమ కనెక్షన్లు ఉన్నాయని ఒప్పుకుంటూ వైర్లు తొలగించిన అధికారులు, మరి అదే అక్రమానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కాంట్రాక్టర్‌కు ఉన్న రాజకీయ అండ చూసి అధికారులు వణికిపోతున్నారా? లేక అతడు కురిపించే కాసుల వర్షంలో తడిసి ముద్దవుతున్నారా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

**ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?**

ట్రాన్స్‌ఫార్మర్ నుండి నేరుగా వైర్లు తగిలించి భారీ యంత్రాలను నడపడం వల్ల గ్రామంలో వోల్టేజ్ సమస్యలు తలెత్తడమే కాకుండా, ఏ క్షణమైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థా నికులు మొరపెట్టు కున్నా అధికారులు పట్టించుకోలేదు వార్తలు వచ్చాక వచ్చి వైర్లు తీసేసి, కాంట్రాక్టర్‌కు ఎటువంటి జరిమానా వేయకుండా వదిలేయడం వెనుక పెద్ద గూడుపుఠాణీ ఉందనేది స్పష్టమవుతోంది ఇది ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా, అక్రమార్కులకు కొమ్ముకాయడమేనని మేధావులు మండిపడుతున్నారు

**ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే పోరాటమే!**

కేవలం కంటితుడుపు చర్యలతో కాలయాపన చేస్తున్న అధికారుల తీరును నిరసిస్తూ ఇందుగుల గ్రామస్తులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించి అక్రమార్కులకు సహకరించిన అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో బాధితుల పక్షాన జనం సాక్షి తన పోరాటాన్ని కొనసాగిస్తుందని బాధ్యులు తెలుసుకోవాలి.




## ఈ నెల 19 లోపు ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ (బీఏ, బీకాం,బీఎస్సీ) కోర్సుల్లో 2,4,6 సెమిస్టర్ పరీక్ష ఫీజులను ఈనెల 19 లోపు ఆన్లైన్లో చెల్లించుకోవాలని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి తెలిపారు. పూర్తి వివరాలకు సహాయ కేంద్రం-121 కోఆర్డినేటర్ డాక్టర్ వి.మకట్లాల్ సెల్:7382929721 ఫోన్ నెంబర్ సంప్రదించాలని సూచించారు.

**జనంసాక్షి , దేవరకొండ**



## యాదగిరిగుట్టలో నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ హరిబాబు

**యాదగిరిగుట్ట మే 10 (జనంసాక్షి)**

హైదరాబాద్‌కు చెందిన సత్యశ్రీ అనే భక్తురాలు హరి బాబు ఆటోలో కొండపైకి వెళ్తుండగా, ఆమెకు తెలియ కుండానే సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడు ఆటోలో జారిపడిపోయింది.దానిని గమనించిన హరిబాబు, ఏమాత్రం దురాశ పడకుండా వెంటనే ఎస్.పి.ఎఫ్ కంట్రోల్ రూమ్‌ను **మిగతా 3లో**

## కుక్కడం గ్రామంలో వైభవంగా గరుడ స్తంభ ప్రతిష్టాపన 5 వేల మందికి అన్నదానం



**మాడుగులపల్లి, మే 10 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో ఆధ్యాత్మిక వాతా వరణం వెల్లివిరిసింది గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ గరుడ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ వేడుకలో భాగంగా గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత దంపతులు పానగంటి ప్రధమ లక్ష్మి రామాచారి ప్రత్యేక చొరవ తీసుకుని సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఆంజనేయస్వామి వారి కృపతో, గరుడ స్తంభ ప్రతిష్టాపన వంటి పవిత్ర కార్యంలో భాగస్వాములు కావడం తమ అదృష్టమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులతో కుక్కడం గ్రామం కిక్కిరిసిపోయింది ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు గ్రామస్తులు, భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గరుడ స్తంభ ప్రతిష్టాపన జరిగింది పానగంటి దంపతుల సేవా దృక్పథాన్ని గ్రామ సర్పంచ్ ప్రసన్న రాబర్ట్, **మిగతా 2లో**


## భూ వివాదంలో గొడవ



**అడ్డగూడూర్/ మే 10(జనంసాక్షి)** అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయి కుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో sk సత్తార్ S/o వాలీబాషా, కి, అన్న భార్య w/o అభిబా sk యాకుబ్, ఆమె కొడుకు (మైనర్ )మధ్య ఆస్తి తగాదాల విషయంలో గొడవ జరిగి ఒకరిని ఒకరు కొట్టుకోవటంతో ఇరువురికి గాయాలు అయినాయి. ఈ గొడవ లో సత్తార్ కి తలపై రక్తగాయం కావడంతో పెట్రోలింగ్ కార్ పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి పంపించి నారు. sk సత్తార్ ఊరిలో పండగకి హైదరాబాద్ నుండి వచ్చాడు అలాగే అమిబా కొడుకు తో NG కొత్తపల్లి నుంచి వచ్చింది. ఇరువురు కూడా మానాయి కుంట నివాసం ఉండటం లేదు అని అడ్డగూడూర్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట మే 10 (జనంసాక్షి):** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పట్టింది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు భక్తులు. రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిస రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యా ణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.



# తేమ సాకుతో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడం రైతులపై అన్యాయం

**○వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలి : పైళ్ల శేఖర్ రెడ్డి నందనం○ ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు**





**భువనగిరి, మే 10 (జనంసాక్షి)** భువనగిరి మండలం నందనం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తేమ శాతం పేరుతో పాటు "మాచర్ రావడం లేదు" అనే సాకుతో గత 15 రోజులుగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికారులు కాలయాపన చేయడం దారుణమని మండిపడ్డారు. పంటను అమ్ముకోలేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, విఠల్ రెడ్డి, సాంబంకరి వెంకటేష్, చింతల దేవేందర్ గౌడ్, కొండాపురం శ్రీనివాస్, మోలుగు నాగరాజు, చుక్క పద్మయ్య, ఉపసర్పంచ్ కాసాని శేఖర్ యాదవ్, రాసాల లింగస్వామి యాదవ్, మధుసూదన్ రెడ్డి, సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరేడ్ గ్రౌండ్స్ లో బి.జె.పి బహిరంగసభకు తరలివెళ్ళిన కార్యకర్తలు



**చండూరు, మే 10 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ భారీ బహిరంగసభకు మున్సిపల్ కేంద్రం నుండి జిల్లాపార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి నాయకత్వంలో కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా నూతనోత్సాహంతో కదిలిన కార్యకర్తలను చూస్తుంటే తెలంగాణా రాష్ట్రంలో ఈసారి బిజెపి అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్లో బిజెపి విజయాన్ని చూసి తెలంగాణా కాంగ్రెస్, బి ఆర్ యస్ నేతల వెన్నులో వణుకుపుట్టిందని, మోదీ జీ బహిరంగసభ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించడం ఖాయమన్నారు. జై మోదీ నినాదాలతో కార్యకర్తలు సభకు తరలివెళ్ళిన వారిలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా పార్టీ నాయకులు భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, దోటి కిరణ్ యాదవ్, సోమ శంకర్, దోటి శివ, ఇరిగి ఆంజనేయులు, కాసాల వెంకట్ రెడ్డి, పల్లెగోని చంద్రమౌళి, రావిరాల ఓంకారం, దుస్స గణేష్, సామ వెంకట్ రెడ్డి, పున్న నరసింహ, రాజేష్, తోకల రవీందర్, సాగర్, వేముల పవన్, సోమ రాజు, గండూరి మల్లేష్, రాజశేఖర్, తరుణ్, శంకర్ యాదవ్, వినోద్, రాజు, యువత పెద్దసంఖ్యలో తరలివెళ్ళారు.

### కుక్కడం గ్రామంలో వైభవంగా గరుడ స్తంభ ప్రతిష్ఠాపన

**5 వేల మందికి అన్నదానం**

భక్తులు ప్రత్యేకంగా అభినందించారు మాడుగులపల్లి మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక చింతనకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన భక్తులు**

**పటిష్ట బందోబస్తు మధ్య ముగిసిన వేడుక**



మాడ్గులపల్లి, మే 10 (జనంసాక్షి ): మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగింది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి భక్తులకు బుద్ధి, బలం, ధైర్యం ప్రసాదించే శక్తి స్వరూపుడని కొనియాడారు భక్తి, సేవాభావంతో గ్రామస్తులందరూ కలిసి నిర్మించిన ఈ ఆలయం, ఈ ప్రాంతానికే ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని ఆకాంక్షించారు ఇంతటి ఘనమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను, గ్రామ ప్రజలను దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. అలాగే, పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య పనులు, తాగునీటి వసతి కల్పించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, వేద పండితులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,సభ్యులు కుక్కడం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తుంగతుర్తి లో బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

**తుంగతుర్తి మే 10(జనంసాక్షి)**

హైదరాబాద్ లో మైనర్ బాలిక ను నమ్మించి మోసం చేసి లైంగిక వేధింపులకు గురి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మెయిన్ రోడ్ పై ధర్నా చేసి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ మేరకు ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు, వేధింపులకు గురి అయినటువంటి యువతి కి ప్రభుత్వం అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న చాటు. మాటు రాజకీయ సంబంధం తో కేంద్రమంత్రి బండి సంజయ్ కేసును నిరుగార్చాలని చూస్తున్నారని ఆరోపించారు,ఈ సంఘటన పై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నేరస్తున్ని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండు చేశారు, మైనర్ బాలిక కు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు సోమేష్. రమేష్. లక్ష్మయ్య నాగమల్లు. వెంకటేష్ లతీఫ్. గోపగాని వెంకన్న. చింతకుంట్ల సురేష్. కొల్లూరి మహేందర్. ఆకారపు భాస్కర్ పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**మేళ్లచెరువు (జనంసాక్షి ) :** మేళ్లచెరువు లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1995.. 96 సంవత్సరంలో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం ఆదివారం ఆత్మీయ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు తమ కుటుంబాలతో పెద్ద సంఖ్యలో హాజరై తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, వివిధ రంగాల్లో ఉన్న తమ అనుభవాలను పంచుకున్నారు. స్నేహబంధం ఎప్పటికీ కొనసాగాలని, పాఠశాల రోజులు జీవితంలో మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నపురెడ్డిపల్లిలో అకాల వర్షం బీభత్సం

## డ్రైనేజీ లేక ఇళ్లలోకి చేరిన వరద నీరు

**అన్నపురెడ్డిపల్లి మే 10 (జనంసాక్షి)**



అన్నపురెడ్డిపల్లిలో శనివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలకు మండల కేంద్రంలో ప్రజలు సెంట్రల్ లైటింగ్ రోడ్డు నిర్మాణం పనుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు నివాస గృహాల్లోకి, చిరు వ్యాపారుల దుకాణాల్లోకి చేరి నిత్యావసర వస్తువులు, సామగ్రి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.క్షేత్రస్థాయిలో పర్యటించిన అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ ?బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. నీట మునిగిన ఇళ్లను, పాడైపోయిన సామాగ్రిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?అధికారుల నిర్లక్ష్యం సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు పనులు చేపట్టిన సమయంలో, ప్రత్యామ్నాయ డ్రైనేజీ మార్గాలను ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వంవరద వల్ల నష్టపోయిన పేద కుటుంబాలకు, చిరు వ్యాపారులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి.శాశ్వత పరిష్కారం నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పునర్నిర్మించాలి. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చల్లా పుల్లయ్య, రుంజ శీను, అన్నపురెడ్డిపల్లి ఉప సర్పంచ్ మారగాని అశోక్, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, ముస్తఫా, నబి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన పట్టణ బిజెపి శ్రేణులు

హుజూర్ నగర్, (జనంసాక్షి):

తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ కు హుజూర్ నగర్ పట్టణ బిజెపి నాయకులు ఆదివారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా తెలంగాణకు రావడం, వేలకోట్ల రూపాయల కేంద్ర నిధులతో అబి వృద్ధి పథకాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోటిరెడ్డి, ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోపి,నాగరాజు, లక్ష్మీనారాయణ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ హరిబాబు

ఆశ్రయించారు. అధికారుల ద్వారా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ లో అనౌన్స్మెంట్ చేయించి, బాధితురాలిని గుర్తించారు. అనంతరం ఆలయ ఈఓ భవాని శంకర్, ఎస్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు సమక్షంలో ఆ బంగారు గొలుసును బాధితురాలికి అందజేశారు. హరిబాబు ప్రదర్శించిన అసాధారణ నిజాయితీని ఆలయ ఈఓ, అధికారులు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.



## పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల

**సూర్యాపేట (జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సన్నాహక జనరల్ బాడీ సమావేశంను జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సంఘ ఎన్నికలను పారదర్శకంగా, ఐక్యంగా నిర్వహించేందుకు 20 మంది సభ్యులతో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.సంఘ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సంఘ బలోపేతం, సభ్యుల ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణపై సమావేశంలో చర్చించారు.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ చైర్మన్ బండారు రాజా, నాయకులు కర్నాటి కిషన్, తోట శ్యామ్ ప్రసాద్, బొమ్మిడి, లక్ష్మీనారాయణ, వెంపటి పురుషోత్తం, బిక్కుమళ్ళ ఉపేందర్, స్వామి బుచ్చయ్య, శింగిరికొండ రవీందర్, రాచర్ల కమలాకర్ , కలకోట లక్ష్మయ్య, మీలా వంశీ,గుండా రమేష్, కుక్కడపు శ్రీనివాస్, బిక్కుమళ్ళ కృష్ణ, బెలిదే శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, చల్లా లక్ష్మీప్రసాద్, కొండా శ్రీనివాసరావు, పెనుగొండ మల్లిఖార్జునరావు, కొండ్లె కృష్ణయ్య,వుప్పలంచు కృష్ణ, చందా రాజశేఖర్, గుండా వెంకన్న, గోరెంట్ల సంపత్, చల్లా లక్ష్మయ్య, మనసాని నాగేశ్వరరావు, మహంకాళి సోమయ్య, యామా సంతోష్ , కక్కిరేణి చంద్రమోహన్, నరేంద్రుని హరిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు.. భావితరాలకు మదుపు..

- ○డీజిల్ పెట్రోల్ అవసరం లేని చోట వాడకం తగ్గించాలి..
- ○విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్లు పెంచితే వాటి వినియోగం పెరుగుతుంది..
- ○పర్యావరణానికి హానికరించే వాహనాలను నిషేధించాలి..

**మణుగూరు, మే 10 (జనంసాక్షి);**

మానవ జీవితంలో ఇంధనం కీలక పాత్ర పోషిస్తుంది. గత రెండు దశాబ్దాలనుంచి ఇంధన వినియోగం భారీగా పెరిగింది. ఇంధన వినియోగంలో శిలజ ఇంధనాలు వాటా నేటికి 85 శాతానికి పైగానే ఉంది. దీనివల్ల హానికర కర్బన్ ఉద్ఘరాలు వాతావరణం లోకి విడుదల చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి ఎన్నో రకాల సమస్యలు తలెత్తుతున్నాయి. భవిష్యత్తు తరాలు కు చమురు, బొగ్గు, సహజవాయువు లాంటి ఇంధన వనరులు వినియోగంలో చైనా అమెరికా ఇతర దేశాల తర్వాత మన దేశం మూడో స్థానంలో ఉంది. రోజు రోజుకు వాహనాల సంఖ్య పెరటం వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ దెబ్బతీసే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రికల్ వాహనాల ఉపయోగం పెరిగితే తప్ప ఇంధనం వాడకం తగ్గించలేము.

**పర్యావరణాన్ని రక్షించాలి:**

కరోనా తరువాత కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలు తీసుకొచ్చింది. దానిలో భాగంగా డీజిల్ వాడకం తగ్గించి పెట్రోలు పెంచింది. దాంతో పాటు ఎలక్ట్రికల్ వాహనం వినియోగం పెంచే విషయం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజల్లో అవగాహన లోపం చార్జింగ్ స్టేషన్ లేకపోవడం వల్ల ఆశించినంత వేగంగా మార్కెట్లోకి రావడం లేదు. అదే కోవలో సిఎన్జి వాహనాలు వినియోగం కూడా అదే పరిస్థితిలో నడుస్తుంది. వ్యవసాయ రంగంలో నాసిరకం మోటర్లు వాడటం వల్ల విద్యుత్తు వృథా అవుతుంది. వ్యాపార సముదాయాలలో అవసరానికి మించి విద్యుత్ వాడటం వల్ల కూడా వృథా అవుతుంది. థియేటర్లు ఫంక్షన్ హాల్ లో విద్యుత్తు వృధా తెలియకుండా జరుగుతోంది. దీనివల్ల పరోక్షంగా ఇతరులపై భారం పడుతుంది. ఈ మధ్యకాలంలో గృహాలకు, వాణిజ్య కేంద్రాలలో, వ్యవసాయ రంగంలో సౌరశక్తి వినియోగం పెంచేలా ప్రభుత్వాలు చర్యలు చేపడుతోంది.

**రవాణా రంగం:**

దేశీయంగా మూడో వంతు వాయు కాలుష్యానికి రవాణా రంగమే కారణం పర్యావరణానికి ఈ రంగం వల్ల ఎంతో నష్టం జరుగుతోంది. ఈ దిశగా బి 6 వాహనాలు, సిఎన్జి వాహనాలు తయారు చేయమని ఆయా సంస్థలకు కేంద్రం ఆదేశించింది. ఇదనాల్ బయో డీజిల్ హైడ్రోజన్ లాంటి నూతన ఇంధనాలను వినియోగించి వాహనాలు నడపడానికి కార్యాచరణ రూపొందించింది. విద్యుత్ వాహనాల తయారీ సైతం ప్రోత్సహిస్తుంది. డీజిల్, పెట్రోల్ వాహనాలతో పోలిస్తే విద్యుత్ వాహనాల ధరలు అధికంగా ఉంటున్నాయి. కానీ మెయింటెనెన్స్ చాలా తక్కువైనప్పటికీ వీటికి వినియోగదారులు ఎక్కువ మొగ్గు చూపడం లేదు. చార్జింగ్ స్టేషన్లు లేకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సబ్సిడీ తో కూడిన ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే నిర్వాహకులు ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది కాక ఛార్జింగ్ ఎక్కువ సమయం పట్టడం విద్యుత్ వాహనాలు తరచూ మంటలు చెలరేగుతున్నాయని అపోహ ఉంది. ఈ సమస్యలను పరిష్కరిస్తే విద్యుత్ వాహనాల మరింతగా ప్రజలకు చేరువవుతాయి.













**ప్రజలకు అవగాహన:**

వాహన దారులకు సరైన అవగాహన లేక డీజిల్ పెట్రోల్ ను వృధా చేస్తున్నారు. ఇంధనం కొరత ఉన్నప్పుడు వాహనదారులు ఎంతో జాగ్రత్త పడతారు. మిగతా సమయంలో ఇష్టానుసారంగా వాడుతారు. ద్విచక్ర వాహనాలు అవసరం లేని చోట తక్కువ దూరం ఉన్న ప్రాంతాలకు కూడా వాహానాలను ఉపయోగించడం వల్ల కొంత వృధా అవుతుంది. భారీ వాహనాలు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు తమ వాహనాలు నిరంతరంగా రన్నింగ్ లో ఉంచడం వల్ల వృధా ఎక్కువగా జరుగుతోంది. సమావేశానికి, కార్యక్రమానికి వెళ్ళినప్పుడు సమయాన్ని బట్టి వాహనాన్ని నిలిపితే తద్వారా కొంత వృధా తగ్గుతుంది. ట్రాఫిక్ లో గంటలు తరబడి వాహనాన్ని రన్నింగ్ లో ఉంచటం వల్ల ఎక్కువ డీజిల్ పెట్రోల్ వృధాగా పోతుంది. ఆ సమయంలో ఇంజిన్ ఆఫ్ చేస్తే కొంత వృధాను తగ్గించవచ్చు. కొన్ని చోట్ల జనరేటర్ వాడక ఉంటుంది. కానీ విద్యుత్ బిల్లుల భయపడి జనరేటర్ ని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దానివల్ల డీజిల్ వృధా ఎక్కువగా అవుతుంది ఇలాంటి విషయాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలి.

# ప్రైవేట్ బస్సును ఢీ కొట్టిన ఆర్టీసీ అద్దె బస్సు










**మణుగూరు, మే 10 (జనంసాక్షి):**
అశ్వాపురం మండలం జగ్గారం వద్ద మణుగూరు నుంచి ఖమ్మం వెళ్లే రహదారి ఆదివారం ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మణుగూరు నుంచి ఖమ్మం వెళ్లే ఆర్టీసీ అద్దె బస్సు ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయే క్రమంలో ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. క్షతగాత్రులని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆసుపత్రిలోని ప్రయాణికులను పరామర్శించి సంఘటన జరిగిన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులో మొత్తం 42 మంది ఉండగా పదిమందికి స్వల్ప గాయాలు కాగా కండక్టర్ కు భుజానికి మెడకు గాయాలయ్యాయి. ఇంకో మహిళకు పెదవిపై రెండు కుట్లు పడ్డాయని తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ప్రాణాపాయం లేదన్నారు. ప్రమాదానికి డ్రైవర్ అజాగ్రత్తతో పాటు అతి వేగం కారణమని స్పష్టం చేశారు. గాయపడిన వారిని పలువురు నాయకులు పరామర్శించారు.



## మోడీ సభకు వెళ్లిన భాజపా శ్రేణులు

**ములకలపల్లి ఏప్రిల్ 11 జనంసాక్షి:**
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివారం నాడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభకు ములకలపల్లి మండల కేంద్రం నుంచి భాజపా శ్రేణులు తరలివెళ్లడం జరిగింది. మోదీ భరోసా తో ప్రతి గడపకు 140 కోట్ల భారతీయులకు, అవినీతి రహిత సుపరి పాలన అందుతుందని శంకర్ అభిప్రాయపడ్డారు. 8వేల కోట్ల రూపాయల విలువ గల పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు అని కొని ఆడారు. ఈ యొక్క కార్యక్రమానికి స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనుమూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పూనెం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు తంగేళ్ల ఆంజనేయులు, అచ్చన రంగారావు, సాయిలా శ్రీనివాస్ జిల్లా నాయకులు ఊకంటి మధుసూదన్ రావు ,పద్దం శ్రీను, కునసోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని రంగాలలో ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సైదయ్య, కేంద్ర కమిటీ సభ్యులు మహమ్మద్ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా తృతీయ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 10, 11వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రామచందర్, నాయకులు నరేందర్, శ్రీనివాస్, వీరన్న, శ్రావణ్, శ్రీను, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.




### అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ సభలను
# విజయవంతం చేయాలి




**చంద్రుగొండ, మే 10 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో మే 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ సభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండల కేంద్రంలో జాతీయ సభల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ రైతు సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, మద్దతు ధరలు, మార్కెట్ దళారీ వ్యవస్థపై జాతీయ సభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి, సత్యనారాయణపురం, బాల్య తండా, వెంకటయ్య తండా, పోకలగూడెం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ రజాక్, తోటకూరి నరేష్, ఆర్. రాజు, కోటి, ఎస్‌కే జానీ, భాషా, హనీ, పి. మోహన్‌రావు, హతిరామ్, వెంకటేశ్వర్లు, సావిత్రి, సక్కుబాయి, కమలి, రోజా తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి విస్తృత పర్యటన

### చెన్నూరులో ఏసి కోళ్ల ఫామ్, తాళ్లూరు లో ఇందిరమ్మ గృహం ప్రారంభించిన ఎమ్మెల్యేడాక్టర్ మట్టారాగమయిదయానంద్



**కల్లూరు మే 10(జనంసాక్షి)**
కల్లూరు మండలం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన శుభ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కల్లూరు ఏఎంసిచైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసి కోళ్ల ఫామ్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటుచేసిన భాగం నీరజాదేవి ,ప్రభాకర్ దంపతులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ "చెన్నూరులో ఆధునిక పద్ధతుల్లో ఏసిపౌల్ట్రీ ఫామ్‌లు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ఫామ్‌ల వల్ల ఉత్పత్తి పెరిగి రైతులకు మంచి లాభాలు వస్తాయనీ అని తెలిపారు. అనంతరం తాళ్లూరు వెంకటాపురంగ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహం నిర్మించుకున్న దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంత ఇంటి కలలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలో జరిగిన ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వర స్వామి ఆలయంలో జరిగిన జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలంకోటేశ్వరి, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కల్లూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, పొట్రూ అర్జున్ రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లపురెడ్డి అనిమిరెడ్డి, శ్రేయస్ మీడియా అధినేత గంగ్ర శ్రీనివాస్, తోటకూర శేషగిరిరావు, కొండపల్లి శ్రీమన్నారాయణ, మర్రకట్ల బాలశౌరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం శంకర్ గౌడ్, మట్టా రామకృష్ణ గౌడ్ , నోటి కృష్ణారెడ్డి, మచ్చ వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచులు పసుమర్తి మోహన్రావు, శిరసాని జమలయ్య , బంక బాబు, నలజాల మంగపతి, యాస శ్రీకాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**గుర్రంపోడు: మే 10(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు పీఏసీఎస్ డైరెక్టర్ నడ్డి శంకరయ్య యాదవ్-జానమ్మ దంపతుల కుమారుడు రజనీకాంత్ యాదవ్– అనిత ల వివాహ మహోత్సవం ఆదివారం ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శివసాయి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్,పీఏ సీఎస్ చైర్మన్ చనమల్ల యాదవ రెడ్డి,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న,పీఏ సీఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న,పోచంపల్లి సర్పంచ్ గుండెబోయిన కళావతి సత్యనారాయణ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

